teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 169 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 17 డిసెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## టీజీ టెట్ పరీక్షల షెడ్యూల్ విడుదల





9 రోజుల్లో 15 సెషన్లలో పరీక్షలు
ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్షలు నిర్వహణ
జనవరి 3 నుంచి జనవరి 20 వరకు పరీక్షలు



## సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందిన వాడే

సిడ్నీ ఉగ్రదాడిపై డీజీపీ కార్యాలయం స్పష్టీకరణ
సిడ్నీ ఉగ్రదాడిలో 16 మంది మృతి, 36 మందికి గాయాలు

.. వివరాలు 6లో



## ఐబొమ్మ రవికి మరో బిగ్ షాక్

4 కేసుల్లో 12 రోజుల కస్టడీకి కోర్టు అనుమతి
ఒక్కో కేసులో మూడు రోజుల విచారణకు ఆదేశం

.. వివరాలు 6లో

## పోలవరం ప్రాజెక్టుపై
# సుప్రీంలో పిటిషన్



పోలవరం ప్రాజెక్టుపై సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్



బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధమంటూ పిటిషన్
మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో సింఘ్వీ భేటీ

02



## వృద్ధాప్య తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

- హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక
- రోడ్డున వదిలేస్తున్న సొంత బిడ్డలపై సీపీ ఆగ్రహం
- బాధితులు నేరుగా సంప్రదించాలని ట్వీట్

హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ మరో కీలక అంశంపై స్పందించారు. బెట్టింగ్ యాప్స్ లాంటి తీవ్రమైన అంశాలపై

మిగతా 2 లో



## కొండగట్టు అంజన్న ఆలయానికి అటవీ శాఖ నోటీసులు

06

6 ఎకరాల అటవీ భూమి ఆక్రమణ ఆరోపణ
684 బ్లాక్ అటవీ పరిధి ఆక్రమించారని స్పష్టీకరణ
అనుమతులు తప్పనిసరి: అటవీ శాఖ హెచ్చరిక



## ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు

- హెూలీ కారణంగా ఒక రోజు వాయిదా
- సెకండ్ ఇయర్ పరీక్షల తేదీల్లో మార్పు
- మార్చి 3వ తేదీ పరీక్ష మార్చి 4కు వాయిదా
- ఇతర పరీక్షల షెడ్యూల్ యథావిధిగా కొనసాగింపు
- ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌లో బోర్డు స్వల్ప మార్పులు చేసింది. ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్న మెయిన్ ఎగ్జామ్స్‌కు సంబంధించి

మిగతా 2 లో


## యూరియా యాప్‌పై కేటీఆర్ ఎద్దేవా




షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా..?
కాంగ్రెస్ పాలనలో పల్లెలు అనాథలు
కేసీఆర్ హయాంలో ఆదర్శంగా నిలిచాయి :కేటీఆర్ ఆవేదన
కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే
వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే
బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం

6







## మీ సేవా వాట్సాప్ సేవకు అనూహ్య స్పందన

6

- 22 రోజుల్లో 2.7 లక్షల సార్లు వినియోగం
- నవంబర్ 18న ప్రారంభమైన అదనపు డిజిటల్ ఛానల్
- దరఖాస్తు, బిల్లుల వివరాలు, ఫిర్యాదులకు అవకాశం
- భవిష్యత్తులో మరిన్ని డిజిటల్ సేవలను అందుబాటులోకి
- ఐటీ మంత్రి డి. శ్రీధర్‌బాబు వెల్లడి




## పీఎఫ్ విత్ డ్రాకు మరో అప్ డేట్

ఏటీఎం, యూపీఐ ద్వారా ఉపసంహరణకు కొత్త డెడ్ లైన్

.. వివరాలు 2లో

## సోనియా, రాహుల్ గాంధీపై ఈడీకి షాక్

మనీలాండరింగ్ కేసు స్వీకరించడానికి ఢిల్లీ కోర్టు నిరాకరణ
ఫిర్యాదు ఈ దశలో నిర్వహణకు వీలుకానిది: కోర్టు వ్యాఖ్య

6




## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీ

కేంద్ర మంత్రులతో కీలక భేటీలు
ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం
యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటుకు సహకారం కోరిన సీఎం

6





## ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపు కుట్ర

ఏఐసీసీ పిలుపు మేరకు జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు
మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ

.. వివరాలు 6లో




# తెలంగాణలో చిన్న పత్రికల సంక్షోభం

**సుదీర్ఘకాలంగా నిలిచిన కొత్త అక్రిడేషన్లు**
**స్మాల్ సర్క్యులేషన్ పత్రికలకు అన్యాయం**
**సంక్షేమం అందక రిపోర్టర్లు, ఎడిటర్లు తీవ్ర ఇబ్బందులు**




హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సుమారు 18 నెలల నుంచి కొత్త అక్రిడేషన్ మరియు కొత్త ఎంపానెల్‌మెంట్‌ల ప్రక్రియ నిలిచిపోవడం వలన చిన్న పత్రికల యాజమాన్యాలు, ఎడిటర్లు, రిపోర్టర్లు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర సమాచార, ప్రజాసంబంధాల శాఖ కేవలం పాత అక్రిడేషన్ కార్డులను ప్రతీ మూడు నెలలకు ఒకసారి పునరుద్ధరిస్తూ పోతోందే తప్ప, అర్హత ఉన్న వేలాది మంది కొత్త జర్నలిస్టులకు కార్డులు ఇచ్చే ఆలోచన చేయడం లేదని తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీఏజేఎఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విధానం చిన్న పత్రికల వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని టీఏజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి శేఖర్ తీవ్రంగా విమర్శించారు.

## జర్నలిస్టులకు అందని సంక్షేమం - వివక్షే కారణమా..?

రాష్ట్రంలో పత్రికల సంఖ్యలో చిన్న పత్రికలదే సింహభాగం. ముఖ్యంగా జిల్లాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సమాచారం అందించడంలో ఈ స్మాల్ సర్క్యులేషన్ పత్రికల పాత్రే ప్రధానమైనదిగా నిలుస్తోంది. కానీ, కొత్త అక్రిడేషన్స్ నిలిపివేయడం వలన ఈ జర్నలిస్టులు ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలను పొందలేకపోతున్నారు.

**తీవ్ర నష్టం:** అక్రిడేషన్ కార్డులు లేకపోవడం వలన రిపోర్టర్లు, ఎడిటర్లు ఆరోగ్య పథకాలు (హెల్త్ కార్డులు), ఇళ్ల స్థలాల వంటి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హత కోల్పోతున్నారు.

**ప్రభుత్వ వైఖరి:** కేవలం పాత కార్డుల రెన్యువల్ మాత్రమే చేస్తూ, కొత్తవారికి అవకాశం ఇవ్వకపోవడం అనేది అర్హులైన జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్నట్లే అని రెడ్డి శేఖర్ ధ్వజమెత్తారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా I&PR చర్యలు

తెలంగాణలో చాలా కాలంగా చిన్న పత్రికలు (స్మాల్ సర్క్యులేషన్ న్యూస్‌పేపర్స్) అక్రిడేషన్ సమస్యలతో సతమతమవుతున్నాయి. టీఏజేఎఫ్ విశ్లేషణ ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది.

## సమానత్వ హక్కు ఉల్లంఘన

రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు) కు విరుద్ధంగా చిన్న పత్రికలను అక్రిడేషన్ ప్రక్రియ నుంచి దూరం పెడుతున్నారు. పెద్ద పత్రికలు, చిన్న పత్రికలు అనే తేడా లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

## వ్యక్తీకరణ స్వేచ్ఛకు ఆటంకం

ఆర్టికల్ 19(1)(a) (వ్యక్తీకరణ స్వేచ్ఛ) ద్వారా సంక్రమించిన పత్రికా స్వేచ్ఛకు ఈ అక్రిడేషన్ నిలుపుదల ఆటంకం కలిగిస్తోంది. ప్రభుత్వ వివక్ష వలన చిన్న పత్రికలు స్వేచ్ఛగా పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతోంది.

## టీఏజేఎఫ్ చివరి హెచ్చరిక

తక్షణమే ప్రకటన విడుదల చేయాలి. చిన్న పత్రికలు, వాటి ప్రతినిధులు ఎదుర్కొంటున్న ఈ సంక్షోభాన్ని ప్రభుత్వం తక్షణమే గుర్తించి చర్యలు చేపట్టాలని టీఏజేఎఫ్ విజ్ఞప్తి చేస్తోంది.

## టీఏజేఎఫ్ ప్రధాన డిమాండ్‌లు

తక్షణ ప్రకటన: కొత్త అక్రిడేషన్లు మరియు ఎంపానెల్‌మెంట్‌ల కోసం ప్రభుత్వం తక్షణమే ప్రకటన (నోటిఫికేషన్) విడుదల చేయాలి.

వివక్ష రద్దు: స్మాల్ సర్క్యులేషన్ పత్రికల పట్ల చూపుతున్న వివక్షను రద్దు చేసి, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు గుర్తింపు కల్పించాలి.

సంక్షేమం: అక్రిడేషన్ లేని కారణంగా సంక్షేమం కోల్పోతున్న జర్నలిస్టులకు న్యాయం చేయాలి. టీఏజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, ఇక ఆందోళనకు దిగక తప్పదని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఇది హక్కుల కోసం చేసే పోరాటం. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు అని ఆయన స్పష్టం చేశారు.

# అక్రిడేషన్ల 'రెన్యువల్' మరుగున శాశ్వత హక్కులు

**రెన్యువల్ అంటే పూర్తిస్థాయి గుర్తింపే**
**ఇళ్ల స్థలాల బెనిఫిట్ పై ప్రశ్న**
**తెలంగాణలో అక్రిడేషన్ వివక్షపై తీవ్ర చర్చ**
**కొత్తవారికి కుంటుసాకులు: టీఏజేఎఫ్ ఫైర్**

తెలంగాణ రాష్ట్ర సమాచార, ప్రజాసంబంధాల శాఖ అనుసరిస్తున్న అక్రిడేషన్ విధానంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా, పాత అక్రిడేషన్ కార్డులను ప్రతీ మూడు నెలలకు ఒకసారి పునరుద్ధరించడం ద్వారా పాత జర్నలిస్టులు అన్ని ప్రభుత్వ ప్రయోజనాలను, ముఖ్యంగా శాశ్వత సంక్షేమ పథకాలను పొందుతుండగా, దాదాపు 18 నెలలుగా కొత్తవారికి కార్డులు ఇవ్వకుండా నిలిపివేయడం రాజ్యాంగ సమానత్వ హక్కును ఉల్లంఘించడమేనని తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీఏజేఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి శేఖర్ తీవ్రంగా ధ్వజమెత్తారు.



రెడ్డి శేఖర్, టీఏజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ (రీసెర్చ్ స్కాలర్)

### రెన్యువల్ అంటే పూర్తిస్థాయి గుర్తింపే
## ఇళ్ల స్థలాల బెనిఫిట్ పై ప్రశ్న

సాధారణంగా రెన్యువల్ అనేది తాత్కాలిక ప్రక్రియ అయినప్పటికీ, మీడియా సంబంధిత సౌకర్యాలు, పథకాలు, అధికారిక గుర్తింపును ప్రభుత్వం మళ్లీ అందించడమే రెన్యువల్ ఉద్దేశం. ఈ ప్రక్రియ ద్వారా పాత జర్నలిస్టులకు పూర్తి స్థాయి ప్రయోజనాలు అందుతున్నాయి. రెన్యువల్ అవుతున్న వారికి పూర్తి స్థాయి బెనిఫిట్స్ అందుతున్నప్పుడు, అది మూడు నెలల గడువుతో తాత్కాలికమైనా, దాని ఆధారంగా వారు ఇళ్ల స్థలాల వంటి శాశ్వత ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులవుతున్నారు. కానీ, అర్హత ఉన్న వేలాది మంది కొత్త జర్నలిస్టులకు కార్డులు ఇవ్వకపోవడం అనేది కేవలం తాత్కాలిక సమస్య కాదు, శాశ్వత సంక్షేమ హక్కును నిరాకరించడమే అని రెడ్డి శేఖర్, టీఏజేఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టుపై సుప్రీంలో పిటిషన్

హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి దాదాపు 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమలసాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి టెండర్లను ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే తెలంగాణ సర్కార్ తాజాగా పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టుపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించే ప్రయత్నం చేస్తున్నారంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ ప్రాజెక్టులో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా అడ్డుకోవాలని ఆ పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ ఈ కేసును వాదిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో పోలవరం-బనకచర్ల సుప్రీంకోర్టు కేసుపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలుమార్లు అభిషేక్ మను సింఘ్వీతో భేటీ అయి కోర్టులో లేవనెత్తాల్సిన అభియోగాలపై చర్చించారు.

# అమరవీరుల స్థూపం వద్ద గవర్నర్, డిప్యూటీ సీఎం నివాళులు

### విజయ్ దివస్ సందర్భంగా ఘన నివాళి



హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ గవర్నర్, డిప్యూటీ సీఎం బట్టి నివాళులు అర్పించారు. మంగళవారం విజయ్ దివస్ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లోని అమరవీరుల స్తూపం వద్ద దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు నివాళులర్పించారు. అలాగే రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క త్రివిధ దళాల అధికారులు గౌరవ వందనం చేశాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ 1971లో భారత సైనికులు ప్రదర్శించిన అపూర్వమైన ధైర్య సాహసాలతో బంగ్లాదేశ్ విముక్తి సాధించిన రోజు విజయ్ దివస్ చరిత్రలో గర్వించదగిన రోజు అని తెలిపారు. యుద్ధ సమయంలో దేశ ఔన్నత్యాన్ని కాపాడిన అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి, సైనిక నాయకులకు, అమర జవాన్లందరికీ డిప్యూటీ సీఎం వందనాలు తెలిపారు.

# సింగరేణి ఇన్‌చార్జి సీఎండీగా ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్

**బలరామ్ డిప్యూటేషన్ గడువు పూర్తి**
**కేంద్ర సర్వీసుల్లోకి బదిలీ**
**రెగ్యులర్ సీఎండీ కోసం కసరత్తు**
**ఈ నేపథ్యంలో ఇన్‌చార్జి నియామకం**




హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): సింగరేణి ఇన్‌చార్జి సీఎండీగా ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ డిప్యూటేషన్ పూర్తి కావడంతో ఆయన కేంద్ర సర్వీసులోకి వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో కృష్ణభాస్కర్ ను ఇన్ చార్జి సీఎండీగా ప్రభుత్వం నియమించింది. కేంద్ర రెవెన్యూ సర్వీసుల నుంచి డిప్యూటేషన్‌పై తెలంగాణకు వచ్చిన బలరామ్ సింగరేణిలో సంచాలకుడిగా ఇన్ చార్జీ సీఎండీగా ఆరేళ్లపాటు పని చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చిన అధికారులకు డిప్యూటేషన్ గడువు సాధారణంగా ఐదేళ్లే ఉంటుంది. అంతకు మించి ఏడాది అదనంగా ఉన్నందున మరోసారి బలరామ్ గడువు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరలేదు. ఆయన స్థానంలో తెలంగాణకు చెందిన సీనియర్ ఐఏఎస్ లేదా ఐపీఎస్ అధికారిని రెగ్యులర్ సీఎండీని నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరిగింది. కానీ ప్రభుత్వం మాత్రం రెగ్యులర్ సీఎండీని కాకుండా ఇన్ చార్జి సీఎండీని నియమించింది.

# వృద్ధాప్య తల్లిదండ్రులను "నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు"

మొదటి పేజీ తరువాయి

స్పందించిన సజ్జనార్ బిడ్డల అనాదరణకు గురై రోడ్డు పాలువుతున్న వృద్ధ తల్లిదండ్రుల సంక్షేమంపై దృష్టి సారించారు. ఈ మేరకు వృద్ధాప్యంలో, అనారోగ్యంతో ఉన్న తల్లిదండ్రులను సొంత బిడ్డలే అనాథలుగా వదిలివేస్తున్న తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై వృద్ధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, హింసించినా ఉపేక్షించేది లేదు. కన్నవారిని రోడ్డున వదిలేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు అని సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేసిన వీడియో హెచ్చరిక కనిపెంచిన అమ్మానాన్నల్ని ఇబ్బందులు పాలు చేస్తున్నవారి గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తోంది. దిక్కుతోచని స్థితిలో కుమిలిపోతున్న ప్రతి వృద్ధుడికి, ప్రతి తల్లికి పోలీసుశాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చు. మీరు ఒంటరి వారు కాదు. మీ ఆత్మగౌరవం, భద్రత, శ్రేయస్సు మాకు అత్యంత ముఖ్యం. బాధితులు నిర్భయంగా నేరుగా సంప్రదించ వచ్చని తన ట్వీట్‌లో సూచించిన వైనం నెట్టింట పలువురిని ఆకట్టుకుటోంది.

# పీఎఫ్ విత్ డ్రాకు మరో అప్ డేట్

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ సభ్యులకు కేంద్రం మరో అప్ డేట్ ఇచ్చింది. పీఎఫ్ సొమ్మును ఏటీఎం, యూపీఐ ద్వారా విత్ డ్రా విషయంలో కొత్త డెడ్ లైన్ ప్రకటించింది. పీఎఫ్ నిధుల ఉప సంహరణ ప్రక్రియను సులభతరం చేయడంలో భాగంగా ఏటీఎం, యూపీఐ ద్వారా విత్ డ్రా చేసుకునే సదుపాయం 2026 మార్చిలోపు అందుబాటులోకి తీసుకురాబోతున్నామని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయా చెప్పారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. ప్రస్తుతం ఈపీఎఫ్ ఖాతాలో ఉన్న ఉద్యోగి సొంత నిధులు విత్ డ్రా చేసుకునేందుకు అనేక పత్రాలు సమర్పించాల్సి వస్తోందని దీన్ని సులభతరం చేయడమే తమ ముఖ్య ఉద్దేశం అని మంత్రి చెప్పారు. పీఎఫ్ సొమ్ము మీది. దీన్ని ఉపసంహరించుకునే ప్రక్రియను సరళతరం చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏ కారణం చూపకుండా 75 శాతం వరకు పీఎఫ్‌ను ఉపసంహరించుకోవచ్చున్నారు. ఏటీఎంతో పీఎఫ్ విత్ డ్రాకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని వచ్చే మార్చిలోపు యూపీఐ విత్ డ్రా సదుపాయం తీసుకొస్తున్నామన్నారు. ఆధార్, యూఏఎన్ అనుసంధానం ఇప్పటికే పూర్తయ్యాయని ఇక పీఎఫ్ ఖాతాను బ్యాంక్ ఖాతాకు లింక్ చేయడం ద్వారా డెబిట్ కార్డుతో ఏటీఎంలో విత్ డ్రా చేసుకునే సదుపాయం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కాగా కేంద్రం పీఎఫ్ విత్ డ్రాకు సంబంధించిన నిబంధనలను గత అక్టోబర్ లో సవరించిన సంగతి తెలిసిందే.

# మంచి పాలన అందించి పేరు తెచ్చుకోవాలి

**ఎమ్మెల్యే రేవూరిని కలిసిన నూతన సర్పంచులు**



హనుమకొండ, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సంగెం, గీసుగొండ మరియు పరకాల మండలాలకు చెందిన నూతన సర్పంచ్ లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డిని మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయుభ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్ లు ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాయి అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఎమ్మెల్యేని కలిసిన వారు

1) గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కన్నబోయిన సంధ్యస్వామి మరియు వార్డు సభ్యులు
2) కృష్ణానగర్ గ్రామ సర్పంచ్ గోపతి రవళి రవి యాదవ్ మరియు వార్డు సభ్యులు
3) మొండ్రాయి గ్రామ సర్పంచ్ గూడ స్వరూప మరియు వార్డు సభ్యులు
4) ముమ్మిడివరం గ్రామ సర్పంచ్ నల్లం వీరస్వామి మరియు వార్డు సభ్యులు
5) తీగరాజు పల్లి గ్రామ సర్పంచ్ కరజుగుత్త గోపాల్ మరియు వార్డు సభ్యులు
6) వంజరపల్లి గ్రామ ఉపసర్పంచ్ మోర్తాల చందర్ రావు మరియు వార్డు సభ్యులు
7) వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ మరియు వార్డు సభ్యులు
8) వి ఆర్ ఎన్ తండ గ్రామ సర్పంచ్ బానోతు వెన్నెల అవినాష్ మరియు వార్డు సభ్యులు
9) అనంతరం గ్రామ సర్పంచ్ తాటికాయల సతీష్ మరియు వార్డు సభ్యులు
10) కోనయమాకుల గ్రామ సర్పంచ్ వజ్ర రాజు మరియు వార్డు సభ్యులు
11) శాయంపేట (హెచ్) గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య మరియు వార్డు సభ్యులు
12) కామారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ చిర్రా అనిత రాజయ్య మరియు వార్డు సభ్యులు

# నివాళులర్పించిన మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



పరకాల, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని సీ ఎస్ ఐ కాలనీ 2వ వార్డుకు చెందిన మడికొండ రత్నాకర్ (పంచాయితీకార్యదర్శి) తల్లి కీ.శే.మడికొండ పుష్ప అనారోగ్యంతో నిన్నటి దినమున మరణించగా ఈరోజు వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ కార్యక్రమంలో ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, మడికొండ సుధాకర్, బొచ్చు కరుణాకర్, బొచ్చు జెమిని, మడికొండ చెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.


# మూడవ విడత ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి



రంగారెడ్డి, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): బుధవారం జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని, చిన్న పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మంచాల్ మండలమునకు సంబంధించి మంచాలలోని ధన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన ఎలక్షన్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని,బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు.చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని సరిగా ఉన్నాయని నిర్దారణ చేసుకొని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి బయలుదేరాలని సూచించారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది నిర్వహించే వారి విధులను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, సంబంధిత తహసీల్దార్లు, ఎంపిడిఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో విడత పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## 45 సర్పంచ్, 329 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు జిల్లా, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ సాధారణ గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికలలో భాగంగా వెంకటాపురం, వాజేడు , కన్నాయిగూడెం మూడు మండలాలలో మొత్తం 46 సర్పంచ్ స్థానాలు, 408 వార్డ్ మెంబర్స్ స్థానాలు అన్న ఉండగా వాటిలో ఒక సర్పంచ్ స్థానం,78 వార్డు మెంబర్ స్థానాలు ఏకగ్రీవం కావడంతో 45 సర్పంచ్ స్థానాలకు , 329 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెంకటాపురం మండలంలో 18 సర్పంచ్ స్థానాలకు, 150 వార్డ్ మెంబర్స్ స్థానాలకు 166, మండల వ్యాప్తంగా 166 పోలింగ్ కేంద్రాలలో 200 పిఓ, 229 ఓ పి ఓ లతో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నామని, వాజేడు మండలంలో 17 సర్పంచ్ స్థానాలకు, 118 వార్డ్ మెంబర్ స్థానాలకు మండల వ్యాప్తంగా 152 పోలింగ్ కేంద్రాలలో 152 పిఓ, 177 ఓపిఓ లతో ఎన్నికలను నిర్వహిస్తున్నామని

కన్నాయిగూడెం మండలంలో 10 సర్పంచ్ స్థానాలకు, 61 వార్డు మెంబర్స్ స్థానాలకు మండల వ్యాప్తంగా 90 పోలింగ్ కేంద్రాలలో 84 పీవో, 80 ఓ పి ఓ లతో ఎన్నికలు నిర్వహిస్తున్నామని

కన్నాయిగూడెం మండలంలో ఒక వార్డుకు ఎలాంటి నామినేషన్స్ దాఖలాలు కాలేదని ఆయన తెలిపారు. భద్రత, మౌలిక సదుపాయాలు, శాంతియుత వాతావరణం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి.మధ్యాహ్నం వంటి గంట వరకే జరుగుతుందని కాబట్టి ఓటర్లు నిర్దేశించిన సమయంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో అగ్ర బాగాన ఉండాలి



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు మొదటి త్రై మాసికం లోనే చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే చికిత్స తీసుకునేలా ప్రోత్సహించాలని, రక్త హీనత వున్న గర్భిణీ లను గుర్తించి ఐరన్ మాత్రలను వాడించాలని, జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ గర్భిణీల సమావేశంలో సాదారణ ప్రసవాల పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవ%శీ% వల్ల కలిగే ప్రయోజనాలపైన అవగాహన కలిపించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఇచ్చే మందులను ఉపయోగించుకునేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణలో భాగం గా 30 సంవత్సరాలు పై బడిన వారందరిని రక్తపోటు,డయబెటిస్ వ్యాదుల పైన స్క్రీనింగ్ చేసి గుర్తించిన వారికి చికిత్స అందించాలని పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ఉప కేంద్రం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి, జిల్లా జనరల్ హాస్పిటల్ లోని సైకియాట్రిస్ట్ డాక్టర్ వద్దకు రిఫర్ చేయాలని పేర్కొన్నారు. సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము లో పుట్టిన శిశువు లందరికి సంపూర్ణ టీకాలను అంధించాలని, కీటక జనిత వ్యాధుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించి నివారణ చర్యలను చేపట్టాలని, క్షయవ్యాధి నివారణ లో భాగం గా అనుమానితులందరికి తెమడ పరీక్షలు చేయించాలని, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స అంధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎం హెచ్ వో డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుమన్ కల్యాణ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ ప్రత్యూష, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిపిఎంఓ వాల్య, సిహెచ్ఓ సక్కుబాయ్, ఆరోగ్య విద్యా బోదకులు రాజు, పురుషోత్తమ్, శారద, హెచ్ఈఓ లు స్వామి, లోక్య, డిపిఓ ఎన్‌హెచ్ఎం నీలోహన, సౌమిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు మండలాల్లో విస్తృతంగా పర్యటన

**మధుకర్ బాబు, కూచిపూడి జీ.శ్రీనివాస్**



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): గ్రామపంచాయతీ ఎన్నికలు 2025, సందర్భంగా జిల్లాలో మూడో విడత ఎన్నికలు జరిగే ఆరు మండలాలు, డోర్నకల్ గంగారం, కొత్తగూడ, సిరోలు కురవి' మరిపెడ ల్లో మంగళవారం ఇద్దరు పరిశీలకులు విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు జిల్లాలో పోలింగ్ కేంద్రాల నిర్వహణల పై తనిఖీ చేశారు. ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్సులు పంపిణీ కేంద్రం రిసెప్షన్ కేంద్రం పోలింగ్ కేంద్రం లను పరిశీలించి ఎన్నికలకు సిబ్బందికి ఎలాంటి ఆటంకాలు లేకుండా జిల్లా యంత్రాంగం కల్పించిన వసతులను వారు తనిఖీ చేశారు. అన్ని కేంద్రాలలో విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం భోజన వసతి రవాణా, కౌంటింగ్ తదితర అంశాలలో ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్వోలను, ఎంపీడీవోలను ఆదేశించారు. వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్, చెక్ పోస్ట్ లను తనిఖీ చేశారు. అభ్యర్థుల యొక్క వయ్య ఖర్చులను ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. వీరి పర్యటన వెంట సంబంధిత ఎంపీడీవోలు, తహసీల్దారులు ప్రత్యేక అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రంలో జనరల్ అబ్జర్వర్ తనిఖీ




కన్నాయిగూడెం, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): కన్నాయిగూడెం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలురు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డి ప్రశాంత్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఓటరు జాబితాలు, సీల్స్, పోలింగ్ సామగ్రి తదితర మెటీరియల్‌ను క్రమబద్ధంగా పంపిణీ జరగలని, మెటీరియల్ తో కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని జరుగనున్న పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్దతిలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన మెటీరియల్‌ను పూర్తిగా పరిశీలించుకొని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తతతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి వెంకటనారాయణ, ఎంపిడిఓ, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వినియోగించుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కాటారం, మల్హర్, మహదేవపూర్, మహా ముత్తారం మండలాల్లో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి.మధ్యాహ్నం వంటి గంట వరకే జరుగుతుందని కాబట్టి ఓటర్లు నిర్దేశించిన సమయంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. మూడో దశలో మొత్తం 81 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు నిర్వహణకు 696 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 98,052 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని,వారిలో పురుషులు 47,674 మంది, మహిళలు 50,368 మంది ఇతరులు10 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈ దశలో 3 గ్రామ పంచాయతీలు,126 వార్డులు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు 296 మంది, వార్డు సభ్యులకు 1,347 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. పోలింగ్ నిర్వహణకు 1,887 మంది పోలింగ్ సిబ్బంది పాల్గొంటున్నారని వారిలో పోలింగ్ అధికారులు 835, సహాయ పోలింగ్ అధికారులు 1052 మంది ఉన్నారని పేర్కొన్నారు. అదనంగా 15 మంది జోనల్ అధికారులు, 30 మంది రూట్ అధికారులు, 32 మంది మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు 35 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల కార్యాలయంనకు అనుసంధానం చేయడం ద్వారా నిశిత పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన 825 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయగా, భద్రత, మౌలిక సదుపాయాలు, శాంతియుత వాతావరణం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

# మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం

## రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ వై.నాగిరెడ్డి ఐపీఎస్



తాడ్వాయి, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం, అధిక బస్సులను ఏర్పాటు చేయడమే లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి అన్నారు. మంగళవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి ఐపీఎస్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాల దృష్ట్యా మేడారం ఆర్టీసీ బస్ స్టాండ్, బస్సుల ప్రాంగణం, ప్రయాణికుల వేచి ఉండే ప్రదేశాలు, శుభ్రత, తాగునీటి సౌకర్యాలు తదితర ఏర్పాట్లకు సంబందించిన ప్రణాళికను పరిశీలించి ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడారం జాతర కోసం 28 ఎకరాల సువిశాల ప్రదేశంలో బస్టాండ్ ఏర్పాటు, క్యూలైన్స్, భక్తులు వేచి ఉండే గదులు, తదితర నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. జనవరి 25 తేదీ నుంచి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని, విధులలో డ్రైవర్లు కండక్టర్లు టెక్నికల్ అధికారులు ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా చూడాలని మెరుగైన రవాణా సేవలు అందించాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత జాతరలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మేడారం వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం, బస్సుల ఏర్పాటు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. తాడ్వాయి నుంచి మేడారం చేరుకునే అటవీ మార్గం మధ్యలో సిగ్నల్ సమస్య ఉండటంతో కమ్యూనికేషన్ కోసం ప్రతి కిలోమీటర్ కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అనంతరం శ్రీ సమ్మక్క సారమ్మ వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ శివం ఉపాధ్యాయ, ఆర్టీసి ఈడిఎం మునిశేఖర్, ఈడి వెంకన్న, ఈడి సాల్మన్, ఆర్ఎం విజయ భాను, ఆర్ఎం రవి చంద్ర, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుల సత్తా

## జిల్లా జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి



భద్రాచలం, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన క్రీడాకారులకు 8 పతకాలు సాధించినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి తెలిపారు. మాస్టర్ 1 కేటగిరిలో 66 విభాగంలో డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కు రజిత పతకం, కోమండ్ల వేణు కు కాంస్య పతకం, మాస్టర్ 2 కేటగిరీలో 66 కేజీల విభాగంలో పొట్లపల్లి రామకృష్ణ కు కాంస్య పతకం, మాస్టర్ 4 కేటగిరీలో 74 విభాగంలో డివి శంకర్రావుకు బంగారు పతకం , మాస్టర్ 2 కేటగిరిలో 74 కేజీలు విభాగంలో రజిత పథకం మాస్టర్ 1 విభాగంలో భోగాల వీరారెడ్డి కు కాంస్య పతకం, మరియు మహిళల కేటగిరిలో జూనియర్స్ విభాగంలో, 76 కేజీల విభాగంలో, మామిడి భూమిక కు బంగారు పతకము, 69 విభాగములో దొడ్డపనేని మేఘనా చౌదరికు రజిత పతకం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులు మాట్లాడుతూ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి కటోర శిక్షణ వలన ఈ విజయం సాధ్యమైనట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి మల్లేష్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి పట్టణ ప్రముఖులు, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్



మహబూబ్ నగర్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలానికి చెందిన అత్యకుంట తాండా గ్రామ సర్పంచ్ జర్పుల లక్ష్మణ్ మరియు టంకర గ్రామాల సర్పంచ్ , మెండె లక్ష్మి అచ్చెన్నలు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసంతో పదవులు పొందిన సర్పంచ్‌లు ఆ విశ్వాసాన్ని అభివృద్ధి రూపంలో మార్చాల్సిన బాధ్యత ఎంతో గొప్పదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే పరమావధిగా తీసుకొని విద్య, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పారదర్శకమైన పాలన అందించాలని కోరారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, అధికార యంత్రాంగంతో సమన్వయం సాధించి, సమిష్టి కృషితో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నూతన సర్పంచ్‌ల నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, అత్యకుంట తాండా గ్రామ ఉప సర్పంచ్ కుమార్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరా పరిశీలన



మల్హర్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మల్హర్ మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితిని విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూపాలపల్లి సర్కిల్ పరిధిలోని కాటారం డివిజన్, కొయ్యూరు సెక్షన్‌లో మూడో దశ పోలింగ్ నిర్వహణకు అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు భూపాలపల్లి, కాటారం డివిజన్ల డిఈలు, ఏఈలు, ఇతర సిబ్బంది మల్హర్ మండల కేంద్రాన్ని సందర్శించి విద్యుత్ సరఫరా ఏర్పాట్లను సమీక్షించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, వెబ్‌కాస్టింగ్ వ్యవస్థలు, కమ్యూనికేషన్ సదుపాయాలు నిరంతరం పనిచేసేలా అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం ఏర్పడినా వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచామని, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు పేర్కొన్నారు. మూడో దశ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, పోలింగ్ రోజున కూడా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ఫోటోతో నఖిలీ వాట్సాప్ అకౌంట్

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): వాట్సాప్‌లో జిల్లా కలెక్టర్ ఫోటోను ఉపయోగించి డబ్బులు పంపాలని కోరుతూ నకిలీ సందేశాలు పంపిస్తున్న ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. తన ఫోటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని కొందరు దుండగులు వివిధ వ్యక్తులకు, అధికారులకు వాట్సాప్ సందేశాలు పంపి డబ్బులు పంపించాలని అడుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి సందేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని, ఎలాంటి లావాదేవీలు చేయవద్దని ప్రజలకు సూచించారు. జిల్లా కలెక్టర్ పేరు, ఫోటో లేదా హెూదాను ఉపయోగించి వచ్చే సందేశాలు నకిలీవని, తన తరఫున వ్యక్తిగతంగా గానీ, వాట్సాప్ ద్వారా గానీ డబ్బులు అడగబోనని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి నకిలీ మెసేజీలు అందిన వెంటనే సంబంధిత వాట్సాప్ నంబర్లను బ్లాక్ చేయాలని, సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# పరకాల ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల బహిరంగ వేలం

పరకాల, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన మరియు సీజ్ చేయబడిన వాహనాలను ఈ నెల 18న బహిరంగ వేలం వేయనున్నట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ ప్రకటించారు. ఈ వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

వేలం వివరాలు

తేది: డిసెంబర్ 18, 2025, రోజు: గురువారం సమయం: ఉదయం 11:00 గంటలకు

వేదిక: పరకాల ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణం పాల్గొనే విధానం : వేలంలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న వ్యాపారులు, వాహన కొనుగోలుదారులు మరియు ప్రజలు కింది నిబంధనలను పాటించాలని అధికారులు తెలిపారు.

డిపాజిట్ చెల్లింపు: వేలంలో పాల్గొనే ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేయాలనుకుంటున్న వాహనం యొక్క అప్‌సెట్ ధరలో 50 శాతం మొత్తాన్ని డిపాజిట్‌గా ముందస్తుగా చెల్లించవలసి ఉంటుంది.

నిబంధనలు: వేలం ప్రభుత్వ నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్వహించబడుతుందని అధికారులు స్పష్టం చేశారు. వేలం పూర్తయిన తర్వాత అత్యధిక ధర పలికిన వారికి వాహనాన్ని కేటాయించడం జరుగుతుంది. ఎక్సైజ్ శాఖ ఈ వేలానికి సంబంధించిన పూర్తి వివరాలను పరకాల ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించి తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు.

# రైతన్నలకు పంట తడికి ఏ ఇబ్బంది కలగొద్దు

**ఖరీఫ్ వరి సాగు సమయానికి కొత్త తూమ్, సెటర్స్ నిర్మాణం**

**ఇరిగేషన్ ఈఈకు సూచనలతో పనులు పూర్తి చేపించిన మంత్రి సీతక్క**



ములుగు, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 16 మంగళవారం రోజున రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మంగపేట మండలం లోని నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోనీ మల్లూరు వాగు ప్రాజెక్టు కుడి కాలువ తూము లింకేజి తెగిపోవడం తో గత కొంత కాలంగా ప్రాజెక్టుకు ఇరువైపులా వున్నా అన్నదాత రైతన్నలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అని స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క స్పందించి పక్కన వున్నా రాష్ట్ర%శీ% లోని విశాఖపట్నం నుండి ప్రొఫెషనల్ అండర్ వాటర్ డైవర్స్ నలుగురు బృందం తో నిన్న మరమ్మత్తులు చేపట్టాగా యుద్ధ ప్రత్తిపాధికన ఇరిగేషన్ అధికారుల సూచనల మేరకు దాదాపు గా పూర్తికానుంది తదుపరి కొత్త తూము కుడా ఏర్పాటు చేసి సెటర్స్ నిర్మాణం కుడా జరుగుతుంది అని స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్, మల్లూరు ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంగారి సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్, గ్రామ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు బసరికాని నాగార్జున, అన్నలా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పోలింగ్ కేంద్రాల పరిశీలన



వరంగల్ జిల్లా, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సాధారణ అబ్జర్వర్ శ్రీమతి బాల మాయాదేవి మంగళ వారం నర్సంపేట లోని మగ్దంపురలో ఏర్పాటు చేసిన టెంపరరీ పోలింగ్ స్టేషన్‌ను, నెక్కొండలోని హరిత పోలింగ్ స్టేషన్‌ను, అలాగే చెన్నరావుపేట మండలంలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో చేపట్టిన పూర్తి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఓటర్లకు అవసరమైన తాగునీరు, షామియానాలు, విద్యుత్ సరఫరా, ర్యాంపులు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాల లభ్యతను తనిఖీ చేశారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద అదనపు భద్రతా ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు, వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల పోలింగ్ ప్రక్రియ అంతయు కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్శనలో సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డీఈవో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, మరియు సంబంధిత అధికారులు వారి వెంట ఉన్నారు.

# తుది విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): జిల్లాలో తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో, ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జూలూరుపాడు, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, ఇల్లందు, అల్లపల్లి, గుండాల, టేకులపల్లి మండలాల్లో తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని ఏడు మండలాల్లో మొత్తం 155 గ్రామపంచాయతీలు, 1,330 వార్డులు ఉన్నాయని తెలిపారు. 155 గ్రామపంచాయతీలకు గాను రెండు గ్రామపంచాయతీలలో నామినేషన్లు దాఖలు కాలేదని, 8 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని, మిగిలిన 145 గ్రామపంచాయతీలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే 1,330 వార్డులకు గాను మూడు వార్డుల్లో నామినేషన్లు దాఖలు కాలేదని, 256 వార్డులు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన 1,071 వార్డులలో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు గాను అవసరమైన సిబ్బంది సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా అన్ని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని తెలిపారు. రేపు జరిగే పోలింగ్ సందర్భంగా అన్ని ఎన్నికల సిబ్బంది ఉదయం 7 గంటల కంటే ముందుగానే పోలింగ్‌కు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఓటరును నిశితంగా పరిశీలించి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని, బ్యాలెట్ పేపర్లపై ఉన్న గుర్తులను సిబ్బంది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో అనవసరమైన ఇతర సామాగ్రి ఏదీ ఉండకుండా కట్టుదిట్టమైన నియంత్రణ పాటించాలని ఆదేశించారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ఫలితాలు పూర్తయిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ పూర్తైన అనంతరం బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు తదితర ఎన్నికల సామాగ్రిని పూర్తిగా స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం, అవకతవకలు లేదా పొరపాట్లు చోటుచేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ నివేదికలను సమయానుసారం ఎటువంటి అంతరాయం లేకుండా టి%-%పోల్ యాప్‌లో నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరిగే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు కట్టుబడి, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక మరియు అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు పోలీసు బలగాలను మోహరించినట్లు చెప్పారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొబైల్ పట్రోలింగ్, చెక్ పోస్టుల ఏర్పాటు ద్వారా కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తామని వెల్లడించారు. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నాలుగు మండలాల్లో మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం





**పోలింగ్ సామగ్రితో కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ జిల్లా, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు బుధవారం జరుగుతుండగా ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని సెయింట్ థెరీసా హైస్కూల్ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి మూడో విడత ఎన్నికలలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియ కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధులకు కేటాయించబడిన పిఓ, ఓపిఓల రిపోర్టింగ్ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించి అప్పటివరకు ఎంతమంది రిపోర్ట్ చేశారని అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంలో ఆయా పోలింగ్ కేంద్రాల ఎన్నికల అధికారులను తీసుకున్న పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించారా అని రిటర్నింగ్, పోలింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించబడినట్లు మొబైల్ ఫోన్ కు వచ్చిన సందేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన వాహన సదుపాయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ మెటీరియల్, పోలింగ్, కౌంటింగ్ అంశాల గురించి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కాగా హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మంగళవారం ఆయా మండల కేంద్రాలలో పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల నుండి ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని తెలిపారు. ఎన్నికల పోలింగ్ ను పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

మూడో విడత ఎన్నికలు జరిగే ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాలు ఉండగా, ఇందులో గ్రామ పంచాయతీలు - 67 (మొత్తం 68, ఏకగ్రీవం - 1 పూర్తి గ్రామ పంచాయతీ) ఉన్నాయి. వార్డులు - 563 (మొత్తం - 634, ఏకగ్రీవం -71) ఓటర్లు : 111822 (పు : 54293 స్త్రీ : 57528, ఇతర : 1) ఓటర్లు ఉన్నారు. ఎన్నికల విధులలో పి. ఓ - 626, ఓ. పి. ఓలు - 897 ఉన్నారు. మొత్తం సిబ్బంది - 1523 ఎన్నికల విధులలో పాల్గొంటున్నారు. బుధవారంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి. మొదటి, రెండు దశలు ఇప్పటికే పూర్తికాగా మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. సర్పంచ్, వార్డు స్థానాలకు పోలింగ్ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆత్మకూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్లను ఆకట్టుకునేలా హరిత పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లాలో మూడవ విడతలో బుధవారం జరగనున్న ఎన్నికలకు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో రమూడవ విడతలో ఈ నెల 17వ తేదీన బుధవారం జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను ఆకుపచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు. ఈ పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. అదేవిధంగా వయో వృద్ధులు, దివ్యంగుల సౌకర్యం కొరకు విల్ చైర్ లను ఏర్పాటుచేశారు. ఈ మేరకు నర్సంపేట మండలం: లక్నేపల్లి ఇటుకాలపల్లి, పోలింగ్ కేంద్రాలు ఖనాపూర్ మండలం: ఖనాపూర్, రాగంపేట పోలింగ్ కేంద్రాలు చెన్నారావుపేట మండలం: ఉప్పరపల్లి, తిమ్మరాయనిపహాడ్ పోలింగ్ కేంద్రాలు నెక్కొండ మండలం: రెడ్లవాడ, అలంఖానిపేట్ పోలింగ్ కేంద్రాలను ఓటర్లను ఆకట్టుకునేలా హరిత పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దినట్లు కలెక్టర్ తెలిపారు. ఆహ్లాదకరమైన, వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఓటర్లను కలెక్టర్ కోరారు.






# ఐబొమ్మ రవికి మరో బిగ్ షాక్

హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఐబొమ్మ రవికి మరో బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే అనేక విచారణలను ఎదుర్కొన్న అతడిని మరో 4 కేసుల్లో 12 రోజుల విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది. తెలుగు సినిమా ఇండస్ట్రీని ముప్పుతిప్పలు పెట్టిన ఐ బొమ్మ వెబ్ సైట్‌ను హైదరాబాద్ పోలీసులు బ్లాక్ చేయించిన విషయం తెలిసిందే. గతంలో పోలీసులకే సవాల్ విసిరిన ఐ బొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడితోనే ఐ బొమ్మ, బప్పం వెబ్ సైట్ బ్లాక్ చేయించారు. రెండు సంవత్సరాల క్రితం సోషల్ మీడియాలో పట్టుకోండి చూద్దాం అంటూ పోలీసులకు సవాల్ విసిరాడు. అప్పటి నుంచి ఈ విషయాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. దీంతో అతనిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు కావడంతో అతన్ని విచారించేందుకు కోర్టు అనుమతి కోరారు.




తాజాగా ఐబొమ్మ రవికి మరోసారి పోలీస్ కస్టడీలోకి తీసుకోనున్నారు. 4 కేసులో 12 రోజుల పాటు కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతించింది. ఒక్కో కేసులో ఐబొమ్మ రవిని మూడు రోజులు విచారించాలని నాంపల్లి కోర్టు పోలీసులకు సూచించింది. దీంతో గురువారం నుంచి ఐబొమ్మ రవిని 12 రోజుల పాటు సైబర్ క్రైమ్ పోలీసులు వివిధ అంశాలపై ప్రశ్నించనున్నారు. విదేశాల్లో ఉంటూ వందకు పైగా పైరసీ వెబ్‌సైట్‌లను నడిపిన రవి, ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా సుమారు రూ. 20 కోట్లు సంపాదించినట్లు, ఆ మొత్తంతో ప్లాట్లు కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. పోలీసులు అతడి ఖాతాల్లోని దాదాపు రూ. 3 కోట్లను ఇప్పటికే ఫ్రీజ్ చేశారు. విడాకుల అంశంపై చర్చించేందుకు ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చిన రవిని నెల రోజుల నిఘా తర్వాత పోలీసులు పట్టుకున్నారు. ఈ కస్టడీ విచారణ ద్వారా పైరసీ నెట్‌వర్క్ వెనుక ఉన్న పూర్తి వివరాలు, ఆర్థిక లావాదేవీల గురించి తెలుసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులు భావిస్తున్నారు.

## యూరియా యాప్‌పై కేటీఆర్ ఎద్దేవా

హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చగా ఉండేవని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అనాథలయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, నర్సరీ, వైకుంఠ ధామం వచ్చాయి. తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచి 30 శాతం జాతీయ అవార్డులు గెలుచుకున్నాయి. కానీ నేడు పరిస్థితి దారుణం. ట్రాక్టర్లకు డీజిల్ పోయించే దిక్కు లేదు. రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి బాధలు పడుతున్నారని, ఆ చెప్పుల లైన్లు కనపడితే ప్రభుత్వం పరువు పోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలివిగా 'యూరియా యాప్' అనే కొత్త స్కీమ్ తెచ్చారు. షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా? అని ఎద్దేవా చేశారు.

**మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వమే**

సర్పంచ్ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేయడం చరిత్రలో ఎన్నడూ లేదని కేటీఆర్ విమర్శించారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఏనాడూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్ల మీద పడలేదన్నారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారు. ఖానాపూర్, షాద్ నగర్ గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగురడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీ ఎన్నికల్లో ఐకమత్యంతో కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. .

## కొండగట్టు అంజన్న ఆలయానికి "అటవీ శాఖ నోటీసులు"

హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): కొండగట్టు అంజన్న ఆలయానికి అటవీశాఖ నోటీసులు జారీ చేసింది. 684 బ్లాక్ అటవీశాఖ పరిధిని ఆక్రమించారంటూ నోటీసుల్లో పేర్కొంది. మొత్తం ఆరు ఎకరాల అటవీశాఖ భూమిని ఆక్రమించారని అటవీశాఖ ఆరోపించింది. అంతేకాదు ఆక్రమించిన భూమిలో అక్రమ నిర్మాణాలు జరిగాయంటూ నోటీసులో ప్రస్తావించింది. అటవీ భూమిలో నాన్-ఫారెస్ట్ పనులు చేపట్టడానికి కన్సర్వేషన్ యాక్ట్ 2A ప్రకారం కేంద్ర అటవీశాఖ అనుమతులు తప్పనిసరి అని నోటీసులో స్పష్టంగా పేర్కొంది. అంతేకాకుండా, ఫారెస్ట్ వైల్డ్‌లైఫ్ కన్సర్వేషన్ యాక్ట్‌లోని 3A మరియు 3B సెక్షన్ల కింద ఈ నోటీసులు ఇవ్వబడ్డాయి. ఈ నోటీసులకు తగిన వివరణ ఇవ్వని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ ఆలయ అధికారులను హెచ్చరించింది.

## సోనియా, రాహుల్ గాంధీపై ఈడీకి షాక్

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరియు ఇతరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసును స్వీకరించడానికి ఢిల్లీ కోర్టు మంగళవారం నిరాకరించింది. అయితే, కేంద్ర సంస్థ తన దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు తెలిపింది. ఇంతలో, కోర్టు ఆదేశానికి వ్యతిరేకంగా అప్పీల్ దాఖలు చేస్తామని ఈడీ తెలిపింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ దాఖలు చేసిన ఫిర్యాదు ఈ దశలో నిర్వహించదగినది కాదని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే అన్నారు. ఈ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు, కాంగ్రెస్ ఓవర్సీస్ చీఫ్ సామ్ పిట్రోడా, సుమన్ దూబే, సునీల్ భండారి, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్ ప్రైవేట్ లిమిటెడ్‌లను ఈడీ ప్రతిపాదిత నిందితులుగా పేర్కొంది.

సోనియా, రాహుల్ గాంధీలకు మెజారిటీ యాజమాన్యంలోని యంగ్ ఇండియన్ కంపెనీ ద్వారా 50 లక్షల రూపాయలు చెల్లించి, నేషనల్ హెరాల్డ్ ప్రచురణకర్త అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ కి చెందిన 2,000 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు చట్టవిరుద్ధంగా తమ ఆధీనంలోకి తీసుకోవడానికి కుట్ర పన్నారని ఈ కేసులో ఆరోపణలు ఉన్నాయి.

## ఉపాధి హామీ పథకంలో "గాంధీ పేరు తొలగింపు కుట్ర"

హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని ఏఐసీసీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఏఐసీసీ పిలుపు మేరకు ఈరోజు తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలలో మహాత్మా గాంధీ చిత్ర పటాలతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఎన్నో ఉద్యమాల ఫలితంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపిచారు. ఉపాధి హామీ పథకం అమలు బాధ్యతల నుంచి కేంద్రం పక్కకు జరగాలని కుట్ర చేస్తుందని అన్నారు. పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరోసాగా ఈ పథకం ఉపయోగ పడుతోందని అన్నారు. అందుకు నిరసనగా ఈరోజు జిల్లా కేంద్రాలలో డీసీసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. గాంధీ విగ్రహాల వద్ద, గాంధీ చిత్రపటాలను పట్టుకొని నిరసన తెలియజేయాలని సూచించారు.

## సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందిన వాడే

హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో జరిగిన ఉగ్రదాడి ఘటన ప్రపంచ వ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 16 మంది మృతిచెందగా 36 మంది తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాది సాజిద్‌ది హైదరాబాద్‌గా నిర్ధారించారు. తాజాగా తెలంగాణ డీజీపీ కార్యాలయం సాజిద్‌పై క్లారిటీ ఇచ్చింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందిన వాడేనని స్పష్టం చేసింది. బీకామ్ చదివిన సాజిద్ అక్రమ్ 27 ఏళ్ల క్రితం ఆస్ట్రేలియాకు వెళ్లాడు. ఓ యూరోపియన్ యువతిని పెళ్లి చేసుకున్నారు. ఆస్ట్రేలియాకు వలస వెళ్లిన తర్వాత 27 ఏళ్లలో కేవలం ఆరు సార్లే సాజిద్ భారత్‌కు వచ్చి వెళ్లాడు. ఇప్పటికీ భారత పాస్‌పోర్ట్‌నే వినియోగిస్తున్నాడు. సాజిద్‌కు ఒక కూతురు, కుమార్తె ఉంది. హైదరాబాద్‌లో ఉన్నన్ని రోజులు ఎలాంటి నేరాలకు పాల్పడలేదు. ఆస్ట్రేలియాలో స్థిరపడిన తర్వాతనే ఉగ్రవాదులతో పరిచయాలు పెంచుకోవడం, ఆ సంస్థల్లో పనిచేయడం వంటివి చేశాడు. ఇదే విషయమై హైదరాబాద్‌లో ఉంటున్న సాజిద్ కుటుంబ సభ్యులను ప్రశ్నించగా తమకేమీ తెలియదని వారు చెబుతున్నారు. సాజిద్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలంగాణ డీజీపీ ఆఫీస్ స్పష్టం చేసింది.

## మీ సేవా వాట్సాప్ సేవకు "అనూహ్య స్పందన"

హైదరాబాద్, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ డిజిటల్ సేవల వేదిక మీ సేవా కింద ప్రారంభించిన వాట్సాప్/చాట్‌బాట్ సేవను తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు 22 రోజుల్లోనే 2.7 లక్షల సార్లు ఉపయోగించారని రాష్ట్ర ఐటీ మంత్రి డి. శ్రీధర్‌బాబు తెలిపారు.

నవంబర్ 18న మీ సేవా కింద అదనపు డిజిటల్ ఛానల్‌గా ఈ సేవను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సేవ ద్వారా ప్రజలు ఇకపై మీ సేవా కేంద్రాలకు వెళ్లకుండానే ప్రభుత్వ సేవలు పొందగలుగుతున్నారు. ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేయవచ్చు. బిల్లుల వివరాలు తెలుసుకోవచ్చు. దరఖాస్తుల స్థితిని పరిశీలించవచ్చు. ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చు.

ఈ సేవ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిందని మంత్రి తెలిపారు. ప్రజల కేంద్రిత డిజిటల్ పరిపాలనను మరింత విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం వెల్లడించిన గణాంకాల ప్రకారం, నవంబర్ 18 నుంచి డిసెంబర్ 9 వరకు మీ సేవా వాట్సాప్ సేవను ప్రజలు మొత్తం 2,78,267 సార్లు వినియోగించారు. ఈ కాలంలో 2,09,084 వేర్వేరు మొబైల్ నంబర్ల నుంచి ప్రజలు ఈ సేవను ఉపయోగించినట్లు అధికారులు తెలిపారు. అదే సమయంలో 75,655 దరఖాస్తు ఫారాలు సమర్పించబడ్డాయి. వీటిలో 1,403 మాత్రమే నిజమైన దరఖాస్తులు కాగా, మిగిలినవి సేవల గురించి తెలుసుకునేందుకు లేదా విధానాన్ని అర్థం చేసుకునేందుకు చేసిన ప్రయత్నాలుగా అధికారులు పేర్కొన్నారు. అలాగే 45,829 సార్లు దరఖాస్తుల స్థితి పరిశీలించబడింది. మొత్తం విజయ శాతం 81.3 శాతంగా నమోదైంది. ప్రజలు ఎక్కువగా వినియోగిస్తున్న సేవల్లో జనన ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, పోలీస్ చలాన్లు, విద్యుత్ బిల్లుల సేవలు ఉన్నాయి. రోజువారీ పరిపాలనా అవసరాలకు వాట్సాప్ ఒక సులభమైన, నమ్మదగిన వేదికగా మారుతోందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులోనూ మీ సేవా ద్వారా మరిన్ని డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి చెప్పారు. వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తామని, ప్రజలకు సులభంగా, నిరంతరాయంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు

మొదటి పేజీ తరువాయి

ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల్లో మ్యాథమెటిక్స్ 2బి, బోటనీ, పొలిటికల్ సైన్స్ పేపర్ ఎగ్జామ్‌ను మార్చి 3వ తేదీకి బదులుగా మార్చి 4వ తేదీ నిర్వహించనున్నట్లు బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మూడో తేదీన హోలీ పండుగ జరుపుకోనున్న నేపథ్యంలో పరీక్షను ఒకరోజు వాయిదా వేసినట్లు ప్రకటించింది. మిగిలిన పరీక్షల షెడ్యూల్ యథావిధిగా ఉన్నట్లు ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది.

పూర్తి షెడ్యూల్

ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షల షెడ్యూల్:

ఫిబ్రవరి 25న సెకెండ్ లాంగ్వేజ్

ఫిబ్రవరి 27 న ఇంగ్లీష్

మార్చి 2 – మ్యాథమెటిక్స్ 1A/ బోటని/ పొలిటికల్ సైన్స్

మార్చి 5 – మ్యాథమెటిక్స్ 1B / జూలజీ / హిస్టరీ

మార్చి 9 – ఫిజిక్స్ / ఎకనమిక్స్

మార్చి 12 – కెమిస్ట్రీ / కామర్స్

**ఇంటర్ సెకండ్ ఇయర్ షెడ్యుల్:**

ఫిబ్రవరి 26న సెకెండ్ లాంగ్వేజ్

ఫిబ్రవరి 28న ఇంగ్లీష్

మార్చి 4– మ్యాథమెటిక్స్ 2A/ బోటని/ పొలిటికల్ సైన్స్

మార్చి 6 – మ్యాథమెటిక్స్ 2B / జూలజీ / హిస్టరీ

మార్చి 10 – ఫిజిక్స్ / ఎకనమిక్స్

మార్చి 13 – కెమిస్ట్రీ / కామర్స్

ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల పూర్తి షెడ్యూల్

| తేది | పరీక్ష |
|---|---|
| ఫిబ్రవరి 26 | సెకండ్ లాంగ్వేజ్ |
| ఫిబ్రవరి 28 | ఇంగ్లీష్ |
| మార్చి 4 | మ్యాథమెటిక్స్ 2A / బోటని / పొలిటికల్ సైన్స్ (పాత తేది మార్చి 3) |
| మార్చి 6 | మ్యాథమెటిక్స్ 2B / జూలజీ / హిస్టరీ |
| మార్చి 10 | ఫిజిక్స్ / ఎకనమిక్స్ |
| మార్చి 13 | కెమిస్ట్రీ / కామర్స్ |

ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షల పూర్తి షెడ్యూల్

| తేది | పరీక్ష |
|---|---|
| ఫిబ్రవరి 25 | సెకండ్ లాంగ్వేజ్ |
| ఫిబ్రవరి 27 | ఇంగ్లీష్ |
| మార్చి 2 | మ్యాథమెటిక్స్ 1A / బోటని / పొలిటికల్ సైన్స్ |
| మార్చి 5 | మ్యాథమెటిక్స్ 1B / జూలజీ / హిస్టరీ |
| మార్చి 9 | ఫిజిక్స్ / ఎకనమిక్స్ |
| మార్చి 12 | కెమిస్ట్రీ / కామర్స్ |

షెడ్యూల్ ప్రకారమే ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఫిబ్రవరి 2 నుంచి ఒకటి వరకు జరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 3 న అధికారిక హోలీ హాలిడే ఇవ్వడంతో ఎగ్జామ్ షెడ్యుల్ స్వల్ప మార్పులు చేయాల్సి వచ్చిందని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ముఖ్యంగా షెడ్యుల్‌లో మార్పులను ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు గమనించాలని బోర్డు సూచించింది.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీ

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీ ఉన్నారు. మంగళవారం ఆయన కేంద్ర మంత్రులతో సమావేశం అయ్యారు. ముందుగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆయన భేటీ అయ్యారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని వినతి అందజేశారు. రాష్ట్రంలో 105 వైఐఐఆర్ఎస్ లు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వైఐఐఆర్ఎస్ లతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 లక్షల మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం తెలిపారు. వైఐఐఆర్ఎస్ ల నిర్మాణం, ఇతర విద్యా సంస్థల ఏర్పాటుకు రూ.30 వేల కోట్ల వ్యయమవుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ మొత్తానికి తీసుకునే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి కోరారు.

## పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చక్కటి ఏర్పాట్లు**

**అధికారులను అభినందించిన ఎలక్షన్ అబ్సర్వర్, ఎన్నికల అధికారి, కలెక్టర్**



జనగామ, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయితీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జరిగే గ్రామ పంచాయితీ మూడవ విడత ఎన్నికల సందర్భంగా పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఎలక్షన్ అబ్సర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేసారో పరిశీలించి, అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని పరిశీలించారు. పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరించాలన్నారు. పోలింగ్ నిర్వహణకు ఇదివరకే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ అధికారులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సంబంధిత రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు. ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సాయంత్రంలోగా తమకు కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని రేపు ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ఎలక్షన్ అబ్సర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీ ఓ లు, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు





హనుమకొండ జిల్లా , డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లాలోని నడికూడ, శాయంపేట, ఆత్మకూర్ మండల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తుండగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, మైక్రోఅబ్జర్వర్లతో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు సమావేశమై పోలింగ్, కౌంటింగ్ సంబంధించిన అంశాలపై సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, శాయంపేట ఎంపీడీవో ఫణి చంద్ర, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నడికూడ ఎంపీడీవో రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టీజీ టెట్ పరీక్షల షెడ్యూల్ విడుదల

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీజీ టెట్ – జనవరి 2026)కు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. ఈ పరీక్షలను 2026 జనవరి 3 నుంచి జనవరి 20 వరకు మొత్తం 9 రోజుల పాటు 15 సెషన్లలో నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ప్రతిరోజూ రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌లో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 గంటల వరకు ఎగ్జామ్ ఉంటుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. టీజీ టెట్–2026కు దరఖాస్తు చేసిన అభ్యర్థులందరూ పరీక్ష షెడ్యూల్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించాలని సూచించారు. పరీక్షల తేదీలు, సెషన్ల వివరాలతో కూడిన పూర్తి షెడ్యూల్‌ను https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీ టెట్ చైర్మన్ తాజాగా ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు ముందస్తుగా పరీక్షకు సిద్ధమవ్వాలని, హాల్ టికెట్, ఇతర సూచనలను గమనించాలని అధికారులు సూచించారు.

# చరిత్ర సృష్టించిన కామెరూన్ గ్రీన్!

**అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డ్**
**రూ.25.20 కోట్ల రికార్డ్ ధరకు కొనుగోలు**
**గ్రీన్‌ను సొంతం చేసుకున్న కోల్‌కతా నైట్‌రైడర్స్**
**కుర్రాళ్లకు కళ్లుచెదిరే ధర..**



పంతొమ్మిదో సీజన్ కోసం అబుధాబీలో నిర్వహించిన ఐపీఎల్ మినీ వేలంలో యువక్రికెటర్లు కళ్లు చెదిరే ధర పలికారు. ఆరంభంలోనే కామెరూన్ గ్రీన్ (రూ. 25.20 కోట్లు), మథీశ పథిరన(రూ. 18కోట్లు)లు రికార్డు ధరకు అమ్ముడవ్వగా.. ఆ తర్వాత భారత కుర్రాళ్ల ప్రభంజనం కొనసాగింది. దేశవాళీలో అత్యుత్తమ ప్రదర్శనతో ఫ్రాంచైజీలను ఫిదా చేసిన ప్రశాంత్ వీర్, కార్తిక్ శర్మ అత్యధిక ధర పలికిన అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా అవతరించారు. ఆఖర్లో లియాం లివింగ్‌స్టోన్‌ను రూ. 13 కోట్లకు కొనేసింది ఆరెంజ్ ఆర్మీ. దాంతో.. అతడు టాప్-5లో చోటు సంపాదించాడు.

అంచనాలను తలకిందులు చేస్తూ అనామకులకు పట్టంకట్టిన ఐపీఎల్ వేలం ఆద్యంతం ఆసక్తి రేపింది. చేతినిండా డబ్బులతో కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ప్లేయర్లు కామెరూన్ గ్రీన్, మతీశ పథిరనలను పట్టేసింది. దాంతో.. ఆరంభ సీజన్ నుంచి కొనసాగిన విదేశీ క్రికెటర్ల హవా ఈసారి కనిపించింది. అయితే.. ఆ తర్వాత నుంచి భారత యువకెరటాలు భారీ ధరతో వైరలయ్యారు.

నిండా పాతికేళ్లులేని కుర్రాళ్లు అందర్నీ ఆశ్చర్యపరుస్తూ అబుధాబీలో హాట్‌కేకుల్లా అమ్ముడయ్యారు. రూ. 30 లక్షల కనీస ధరతో యాక్షన్‌కు వచ్చిన ప్రశాంత్ వీర్, కార్తిక్ శర్మలు ఏకంగా రూ. 14.2 కోట్లు కొల్లగొట్టారు. మధ్యప్రదేశ్ పేసర్ మంగేశ్ యాదవ్ ఏకంగా రూ. 5.2కోట్లకు అమ్ముడయ్యాడు.

**టాప్ -5లో వీళ్లే**

కామెరూన్ గ్రీన్ - రూ. 25.20 కోట్లు, కోల్‌కతా నైట్ రైడర్స్

మథీశ పథిరన - రూ. 18 కోట్లు, కోల్‌కతా నైట్ రైడర్స్

కార్తిక్ శర్మ - రూ. 14.20 కోట్లు, చెన్నై సూపర్ కింగ్స్

ప్రశాంత్ వీర్ - రూ. 14.20 కోట్లు, చెన్నై సూపర్ కింగ్స్

లియాం లివింగ్‌స్టోన్ - రూ. 13 కోట్లు, సన్‌రైజర్స్ హైదరాబాద్

కోల్‌కతా నైట్ రైడర్స్ : కామెరూన్ గ్రీన్(రూ. 25.20 కోట్లు), మథీశ పథిరన(రూ. 18 కోట్లు), ముస్తాఫిజుర్ రెహ్మాన్(రూ. 9.20 కోట్లు), ఫిన్ అలెన్(రూ. 2కోట్లు).

సన్‌రైజర్స్ హైదరాబాద్ : లియాం లివింగ్‌స్టోన్ (రూ. 13 కోట్లు), జాక్ ఎడ్వర్డ్స్ (రూ. 3 కోట్లు), శివం మావి (75 లక్షలు)

చెన్నై సూపర్ కింగ్స్ : ప్రశాంత్ వీర్ (రూ. 14.20 కోట్లు), కార్తిక్ శర్మ(రూ. 14.20 కోట్లు), రాహుల్ చాహర్ (రూ. 5.20 కోట్లు), అకీల్ హొసేన్( రూ. 2కోట్లు), మ్యాట్ హెన్రీ(రూ. 2 కోట్లు), మాథ్యూ షార్ట్(రూ. 1.50 కోట్లు), సర్ఫరాజ్ ఖాన్ (రూ. 75 లక్షలు), జాక్ ఫౌల్కెస్(రూ. 75 లక్షలు) అమన్ ఖాన్ (రూ. 40లక్షలు)

ఢిల్లీ క్యాపిటల్స్ : అకీబ్ దార్(రూ. 8.40కోట్లు), కైలీ జేమీ-సన్(రూ. 2 కోట్లు), బెన్ డకెట్‌ను రూ. 2 కోట్ల) పృథ్వీ షా(రూ. 75 లక్షలు)

గుజరాత్ టైటాన్స్ : జేసన్ హోల్డర్(రూ. 7 కోట్లు), టామ్ బ్యాంటన్(రూ. 2 కోట్లు), అశోక్ శర్మ(రూ. 90 లక్షలు) ల్యూక్ వుడ్(రూ. 75 లక్షలు), పృథ్వీరాజ్ ఎర్రా(రూ. 30లక్షలు).

పంజాబ్ కింగ్స్ : బెన్ ద్వారుషి(రూ. 4.60 కోట్లు), కూపర్ కొన్నోలీ(రూ. 3 కోట్లు), విశాల్ నిషద్(రూ. 30 లక్షలు), ప్రవీణ్ దూబే(రూ. 30 లక్షలు)

ముంబై ఇండియన్స్ : క్వింటన్ డికాక్(రూ. 1 కోటి), అథర్వ అంకొలేకర్.

లక్నో సూపర్ జెయింట్స్ : జోష్ ఇంగ్లిస్ (రూ. 8.50 కోట్లు), ముకుల్ చౌదరీ(రూ. 2.6 కోట్లు), అక్షత్ రఘువంశీ(రూ. 2.2కోట్లు) అన్రిచ్ నోర్జె(రూ. 2కోట్లు), వనిందు హసరంగ(రూ. 2 కోట్లు), నమన్ తివారీ(రూ. 1కోటి)

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు : వెంకటేశ్ అయ్యర్ (7.20 కోట్లు), మంగేశ్ యాదవ్(రూ. 5.20కోట్లు), జాకబ్ డఫ్ఫీ(రూ. 2 కోట్లు), జ ఓర్డాన్ కాక్స్(రూ. 75 లక్షలు), వికీ ఒత్స్వాల్(రూ. 30 లక్షలు), కనిష్క చౌహన్(రూ. 30 లక్షలు), విహాన్ మల్హోత్రా(రూ. 30లక్షలు),

రాజస్థాన్ రాయల్స్ : రవి బిష్ణోయ్(రూ. 7.20కోట్లు), విఘ్నేష్ పుతూర్, రవి సింగ్, సుశాంత్ మిశ్రా, కుల్దీప్ సేన్, యశ్ రాజ్ పంజా, ఆడం మిల్నే.

**వీళ్లను కొనలే..**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై భారీ ఆశలు పెట్టుకున్న క్రికెటర్లకు ఊహించని షాకిచ్చాయి ఫ్రాంచైజీలు. గతంలో మ్యాచ్ విజేతలుగా పేరొందిన బెయిర్‌స్టో, డెవాన్ కాన్వే, రహ్మానుల్లా గుర్బాజ్ వంటి హిట్టర్లను కనీస ధరకు కూడా ఎవరూ కొనలేదు. తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్‌ను సైతం వదిలేశారు. ఇక భారత అన్‌క్యాప్డ్ ప్లేయర్లలో శివం మావి, మహిపాల్ లొమ్‌రోర్, అన్మోల్‌ప్రీత్ సింగ్.. తదితరులు వేలంలో అమ్ముడుపోలేదు.

భారత క్రికెటర్లు : విజయ్ శంకర్, ఆకాశ్ దీప్, సిమర్జిత్ సింగ్, రాజ్ లింబానీ, తుషార్ రహేజా, రుచిత్ అహిర్, సన్వీర్ సింగ్, కమలేష్ నగర్‌కొటి, తనుష్ కొతియాన్, మహిపాల్ లోమ్-రోర్, రాజ్‌వర్ధన్ హంగ్రేకర్, ఈడెన్ టామ్, ఆర్య దేశాయ్, యశ్ ధుల్, అభినవ్ మనోహర్, అన్మోల్‌ప్రీత్ సింగ్, అభినవ్ తెజ్రన, అథైర్వ తైడే, శివం మావి, కేఎస్ భరత్, దీపక్ హుడా, కుమార్ కార్తికేయ సింగ్, విఘ్నేష్ పుతూర్,

ఆస్ట్రేలియా క్రికెటర్లు : ఫ్రేజర్ మెక్‌గుర్క్, స్పెన్సర్ జాన్సన్.

న్యూజిలాండ్ క్రికెటర్ : డెవాన్ కాన్వే.

ఇంగ్లండ్ క్రికెటర్లు : జానీ బెయిర్‌స్టో, జేమీ స్మిత్, గస్ అట్కిన్సన్.

అఫ్గనిస్థాన్ క్రికెటర్లు : ముజీబ్ రెహ్మాన్, ఫజల్‌హక్ ఫారూకీ, రహ్మానుల్లా గుర్బాజ్.

దక్షిణాఫ్రికా క్రికెటర్లు: గెరాల్డ్ కొయెట్జీ, వియాన్ మల్డర్.



# కోట్లు పలికిన అనామక ఆటగాళ్లు!

ఐపీఎల్ 2026 మినీ వేలంలో అనామక ఆటగాళ్లు అయిన ప్రశాంత్ వీర్, కార్తీక్ శర్మ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన అనామక ఆటగాళ్లుగా నిలిచారు. స్పిన్ ఆల్‌రౌండర్ అయిన ప్రశాంత్ వీర్, వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ అయిన కార్తీక్ శర్మలను చెన్నై సూపర్ కింగ్స్ రూ. 14.20 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. మరో అనామక ఆల్‌రౌండర్ అకీబ్ దార్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 8.40 కోట్లకు సొంతం చేసుకుంది. కేకేఆర్ తమ వద్ద ఉన్న బలమైన పర్స్‌ను ఉపయోగించి మతీషా పతిరనాను ?18 కోట్లకు దక్కించుకుంది. ఈ శ్రీలంక పేసర్ ఐపీఎల్ వేలంలో అమ్ముడైన శ్రీలంక ఆటగాళ్లలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. అన్‌క్యాప్డ్ ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్ యూపీ టీ20 లీగ్, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆకట్టుకున్నాడు, ఏడు మ్యాచ్‌లలో 160 స్ట్రైక్ రేట్‌తో 192 పరుగులు చేసి తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. అతని కనీస ధర కేవలం ?30 లక్షలు ఉన్నప్పటికీ, సీఎస్కే సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో బిడ్డింగ్ యుద్ధంలో గెలిచి అతన్ని 14.20 కోట్లకు సొంతం చేసుకుంది.కార్తీక్ శర్మ కోసం కూడా సీఎస్కే భారీగా ఖర్చు చేసింది, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన హోరాహోరీ పోరులో విజయం సాధించింది. ఎస్‌ఆర్‌హెచ్ బిడ్‌ను 14 కోట్లకు పెంచిన తర్వాత, సీఎస్కే 14.20 కోట్లకు ఒప్పందాన్ని ఖరారు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తీవ్రమైన పోటీ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ ఆకిబ్ దార్‌ను సొంతం చేసుకుంది. ?30 లక్షల కనీస ధరతో ప్రారంభమైన బిడ్లు వేగంగా పెరిగాయి, చివరికి డీసీ అతన్ని ?8.40 కోట్లకు దక్కించుకుంది. రవి బిష్ణోయ్ - ?7.20 కోట్లు రాజస్థాన్ రాయల్స్ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌ను 7.20 కోట్లకు తీసుకుంది. గతంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో ఉన్న బిష్ణోయ్ ఇప్పుడు తన మూడో ఫ్రాంచైజీ తరపున ఆడబోతున్నాడు, గతంలో పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వెంకటేష్ అయ్యర్‌ను 7 కోట్లకు సంతకం చేసింది. కేకేఆర్ ఆసక్తి చూపినప్పటికీ, వారు 6.80 కోట్ల తర్వాత వెనక్కి తగ్గారు. ముఖ్యంగా, అయ్యర్ గత సీజన్‌లో 23.75 కోట్లు పొందాడు, ఇది వేలంలో అతిపెద్ద ధర తగ్గింపులలో ఒకటి.

## మార్చి 26 నుంచి ఐపీఎల్?!!

2026 ఐపీఎల్ సీజన్‌కు సంబంధించిన షెడ్యూల్ దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చి 26న టోర్నీ ప్రారంభమై మే 31న ఫైనల్‌తో ముగుస్తుందని సమాచారం. ఈ మేరకు క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఇవాళ వచ్చే సీజన్ కోసం ప్లేయర్ల మినీ వేలం అబుదాబీ వేదికగా జరుగుతోంది. ఈ వేలం సందర్భంగా సోమవారం సాయంత్రం ఐపీఎల్ నిర్వాహకులు సమావేశం అయ్యారు. ఈ మీటింగ్?లోనే వచ్చేకు సీజన్‌కు సంబంధించిన తేదీలపై నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే ఓపెనింగ్ మ్యాచ్‌కు బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదిక కానుందని తెలుస్తోంది. ఈ ఏడాది జూన్?లో ఆర్సీబీ విజయోత్సవాల వేళ తొక్కిసలాట జరిగిన నేపథ్యంలో చిన్నస్వామిలో మ్యాచ్‌లు నిర్వహించడం నిషేధించారు. దీంతో వచ్చే ఏడాది ఆర్సీబీ హోం గ్రౌండ్ మ్యాచ్‌లు ఇంకో స్టేడియానికి తరలించనున్నారని వార్తలు వచ్చాయి. కానీ, చిన్నస్వామి మ్యాచ్?లకు అక్కడి నుంచి తరలించేందుకు కర్ణాటక ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. అయితే అన్ని భద్రతా చర్యలతో అక్కడ మ్యాచ్?లు నిర్వహించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ డొమెస్టిక్ టోర్నీ పాకిస్థాన్ సూపర్ లీగ్ కూడా అదే రోజు ప్రారంభం కానుంది. పీఎస్ఎల్ టోర్నీ 2026 మార్చి 26న ప్రారంభం కానుంది. దాదాపు ఐపీఎల్ కూడా అప్పుడే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీంతో మరోసారి ఐపీఎల్-పీఎల్?ఎల్ ఒకే విండోలో జరిగేలా కనిపిస్తోంది. గతేడాది కూడా ఈ రెండు టోర్నీలు ఏప్రిల్- మే విండోలోనే జరిగాయి. కానీ ఇప్పుడు ఐపీఎల్ మార్చి 26 డేట్ కన్ఫార్మ్ అయితే- రెండు టోర్నీలు ఒకే రోజు షురూ అవుతాయి. ఇలా జరగడం ఇదే తొలిసారి కానుంది. ఈసారి ఐపీఎల్ సీజన్?కు పలువురు స్టార్ ప్లేయర్లు దూరం కానున్నారు. స్టార్ ఆల్?రౌండర్ ఆండ్రీ రసెల్ ఐపీఎల్?కు ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇకపై అతడు కేకేఆర్ జట్టులో కోచింగ్ స్టాఫ్?లో కనిపించనున్నాడు. అలాగే సౌతాఫ్రికా ప్లేయర్ ఫాఫ్ డూప్లెసిస్, ఆసీస్ స్టార్ గ్లెన్ మ్యాక్స్?వెల్ ఈసారి సీజన్?కు దూరం ఉంటున్నట్లు ప్రకటించారు. కారణాలు ఏంటో చెప్పలేదు. కానీ, రానున్న సీజన్?లో ఆడడం లేదని ఇటీవల సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.



# రవి బిష్ణోయ్‌ను వదిలేసిన సన్‌రైజర్స్

ఐపీఎల్ 2026 మినీ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ ఘోర తప్పిదం చేసిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మంగళవారం అబుదాబి వేదికగా జరిగిన ఈ మినీ ఆక్షన్‌లో రూ. 25.5 కోట్ల భారీ పర్స్‌తో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒక్క టాప్ ప్లేయర్ కోసం కూడా ప్రయత్నించలేదు. కనీస ధరకు అందుబాటులో ఉన్న ఆటగాళ్లను కూడా కొనుగోలు చేయలేదు. కావ్యమారన్ సారథ్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆక్షన్ టీమ్ సైలెంట్‌గా ఉండిపోయింది. అయితే టీమిండియా స్పిన్నర్ రవి బిష్ణోయ్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ తీవ్రంగా ప్రయత్నించి చివర్లో చేతులెత్తేసింది. రవి బిష్ణోయ్‌ను వదిలేసి కావ్య మారన్ పెద్ద తప్పిదం చేసిందని క్రికెట్ విశ్లేషకులు, నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు క్వాలిటీ స్పిన్నర్ అవసరం ఉంది. గతేడాది రాహుల్ చాహర్ తీవ్రంగా నిరాశపర్చడంతో అతన్ని వేలంలోకి వదిలేసిన ఆరెంజ్ ఆర్మీ.. రవి బిష్ణోయ్‌తో అతని స్థానాన్ని భర్తీ చేయాలని ప్రయత్నించింది. కానీ రూ. 7 కోట్ల వరకు బిడ్ వేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. రాజస్థాన్ రాయల్స్ రూ. 7.20 కోట్లకు బిడ్ వేయడంతో వెనక్కి తగ్గింది.దాంతో రవి బిష్ణోయ్ రాజస్థాన్ రాయల్స్ సొంతమయ్యాడు. అనంతరం అకీబ్ దార్ కోసం ప్రయత్నించిన కావ్య మారన్.. అతని రేటు కూడా పెంచి వదిలేసింది. అనామక ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్ కోసం కూడా సన్‌రైజర్స్ తీవ్రంగా ప్రయత్నించింది. రూ. 30 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన అతని ధరను రూ. 14.20 కోట్లకు పెంచింది. చివరకు సీఎస్‌కే ఆ ధరకు అతన్ని కొనుగోలు చేసింది. శివాంగ్ కుమార్‌ను రూ. 30 లక్షలకే సన్‌రైజర్స్ ఛేజిక్కించుకుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్.. 4 టీ20లు ఆడి 4 వికెట్లు మాత్రమే తీసాడు. ఈ ప్లేయర్ తక్కువ ధరకు దక్కడంపై సన్‌రైజర్స్ ఆక్షన్ టీమ్ సంబరాలు చేసుకుంది. తద్వారా ఈ ప్లేయర్ సన్‌రైజర్స్ ఆక్షన్ ప్రణాళికలో ఉన్నట్లు అర్థమైంది. పూర్తిగా దేశవాళీ ఆటగాళ్లపై ఫోకస్ పెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ సలీల్ అరోరాకు మాత్రమే రూ. 1.50కోట్లు ఖర్చు చేసింది. మిగతా ఆటగాళ్లందర్నీ రూ. 30 లక్షల కనీస ధరకు చేజిక్కించుకుంది. పూర్తిగా అనామక ఆటగాళ్లను కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పర్స్‌లో డబ్బులు మిగిలించుకొని ఏం చేస్తారని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.



# అండర్ 19 ఆసియా కప్ టోర్నీలో యువ భారత్ జోరు

*315 పరుగుల భారీ తేడాతో భారత జట్టు గెలుపు.. హ్యాట్రిక్ విక్టరీని ఖాతాలో వేసుకున్న భారత్..*

అండర్ 19 ఆసియా కప్ 2025 టోర్నీలో యువ భారత్ జోరు కొనసాగుతోంది. దుబాయ్ వేదికగా మంగళవారం జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత జట్టు 315 పరుగుల భారీ తేడాతో మలేషియాను చిత్తు చేసింది. ఈ గెలుపుతో హ్యాట్రిక్ విక్టరీని ఖాతాలో వేసుకున్న భారత్.. గ్రూప్-ఏలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 408 పరుగుల భారీ స్కోరు చేసింది. అభిజ్ఞాన్ కుందు(125 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్స్‌లతో 209 నాటౌట్) అజేయ డబుల్ సెంచరీతో చెలరేగగా.. వైభవ్ సూర్యవంశీ(26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. మలేషియా బౌలర్లలో ముహమ్మద్ అక్రమ్(5/89) ఐదు వికెట్లు తీయగా.. సత్నకుమారన్, కృష్ణమూర్తి చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం మలేసియా 32.1 ఓవర్లలో 93 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. భారత బౌలర్లలో దీపేష్ దేవంద్రడన్(5/22) ఐదు వికెట్ల ఘనతను అందుకోగా.. ఉధవ్ మోహన్ రెండు వికెట్లు తీసాడు. క్రిషన్ సింగ్, ఖిలన్ పటేల్, కానిష్క్ చౌహన్ చెరో వికెట్ తీసారు.గ్రూప్-ఏ నుంచి భారత్, పాకిస్థాన్ సెమీఫైనల్ చేరాయి. గ్రూప్-బీలో రెండో స్థానంలో నిలిచే జట్టుతో భారత్ శుక్రవారం తొలి సెమీఫైనల్ ఆడనుంది. గ్రూప్-బీ టాపర్‌తో పాకిస్థాన్ రెండో సెమీఫైనల్లో తలపడనుంది. పాకిస్థాన్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఇరు జట్లు ఫైనల్ చేరితే మరోసారి తలపడనున్నాయి.



# నా పెళ్లిపై అసత్య ప్రచారలెందుకు?

## నటి మెహరిన్ ఘాటు వ్యాఖ్యలు

తన పెళ్లి వార్తలపై అసత్య కథనాలపై నటి మెహరిన్ తీవ్రంగా స్పందించారు. తన పెళ్లంటూ ఆర్టికల్ రాసిన ఓ మీడియా సంస్థపై నటి మెహరీన్ అసహనం వ్యక్తంచేశారు. గత రెండేళ్లుగా ఇలాంటి వ్యవహారాలపై మౌనంగా ఉన్నా, ఇప్పుడు మాట్లాడక తప్పడం లేదన్నారు. నేను ఎవరినీ వివాహం చేసుకోలేదు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ప్రపంచానికి చెబుతా.. అంతేగానీ తన పెళ్లి గురించి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. హరియాణాకు చెందిన భవ్యా బిష్ణోయ్‌తో మెహరీన్ నిశ్చితార్థం జరిగినా అనివార్య కారణాల వల్ల పెళ్లి రద్దు అయింది. 2022లో వచ్చిన 'ఎఫ్ 3' తర్వాత ఆమె నటించిన తెలుగు సినిమా 'స్పార్క్'. కోలీవుడ్‌లోనూ ఒక్క సినిమాలోనే (ఇంద్ర) నటించారు. ప్రస్తుతం కన్నడలో ఓ చిత్రం చేస్తున్నారు. కెరీర్‌లో గ్యాప్‌పై ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. గ్యాప్ కావాలని తీసుకోలేదని, 'ఎఫ్ 3' తర్వాత చేసిన 'సుల్తాన్ ఆఫ్ దిల్లీ' వెబ్‌సిరీస్ కోసం ఎక్కువ సమయం కేటాయించానని తెలిపారు.




# బార్డర్-2 టీజర్ విడుదల

1997 నాటి ఐకానిక్ వార్ డ్రామా 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం 'బోర్డర్ 2'. ఈ సీక్వెల్‌లో సన్నీ డియోల్‌తో పాటు వరుణ్ ధావన్, దిల్‌జిత్ దోసాంజ్, అహన్ శెట్టి కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఈ సినిమాకు అనురాగ్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ టీజర్‌లో బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ తన పాత మేజర్ కుల్‌దీప్ సింగ్ పాత్రలో తిరిగి కనిపించి అభిమానులను ఆకట్టుకున్నారు. మీరు ఆకాశం నుంచో, భూమి నుంచో, సముద్రం నుంచో ఎక్కడి నుంచి చొరబడాలని ప్రయత్నించినా, మీకు ముందు ఒక హిందుస్తానీ సైనికుడు నిలబడి కనిపిస్తాడు. కళ్లలోకి కళ్లు పెట్టి, ధైర్యంగా నిలబడి, దమ్ముంటే రండి, ఇదిగో హిందుస్థాన్ ఇక్కడే ఉంది అంటాడు. అంటూ టీజర్‌లో సన్నీ డియోల్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంటుంది. టీజర్ చివర్లో, సన్నీ డియోల్ తన సైనికులను ఉద్దేశించి మీ నినాదం ఎక్కడిదాకా వినిపించాలి? అని అడగగా, వారు గట్టిగా లాహోర్ దాకా!' అని జవాబివ్వడం హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రం కూడా 1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కించినట్లు మేకర్స్ తెలిపారు.

# అమెజాన్‌లోకి రష్మిక థామా మూవీ

మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించిన హార్రర్ మూవీస్‌కు సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా కాంబోలో దీపావళి సీజన్‌లో ఎంట్రీ ఇచ్చిన బాలీవుడ్ చిత్రం థామా . మ్యాడ్‌డాక్ హార్రర్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. తెలుగులో కూడా డబ్బింగ్ అయిన ఈ చిత్రానికి యావరేజ్ టాక్ వచ్చింది. ఆ తర్వాత థామా పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలో ఇటీవలే రెంటల్ బేసిస్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రాన్ని ఇక ఉచితంగా చూసేయొచ్చు. థామా అమెజాన్ సబ్ స్క్రైబర్లకు ఉచితంగా అందుబాటులో ఉంది. హిందీ, తెలుగు ఆడియోతోపాటు ఇంగ్లిష్ సబ్ టైటిల్స్‌తో వీక్షించవచ్చు. ఆదిత్య సర్పోట్‌దర్ డైరెక్టర్ చేసిన ఈ చిత్రంలో నవాజుద్దీన్ సిద్దిఖీ, పరేశ్ రావల్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. సచిన్-జిగర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. మలైకా అరోరా, నోరా ఫతేహి, వరుణ్ ధవన్ కామియో రోల్స్‌లో నటించారు.



# శిల్పాశెట్టి బాస్టియన్ రెస్టారెంట్‌పై కేసు

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరులో మరో వివాదంలో చిక్కుకుంది. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. సెయింట్ మార్క్స్ రోడ్‌లో ఉన్న 'బాస్టియన్' రెస్టారెంట్ డిసెంబర్ 11న రాత్రి 1.30 గంటల వరకు కార్యకలాపాలు కొనసాగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇది పోలీసులు ఇచ్చిన సమయానికంటే ఎక్కువ సేపు నిర్వహించినట్లు సమాచారం. దీంతో కర్ణాటక పోలీస్ చట్టంలోని సెక్షన్ 103 కింద సుమోటో ఫిర్యాదుల ఆధారంగా కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు మేనేజర్‌లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు అయ్యాయి. 'బాస్టియన్'తో పాటు, రెసిడెన్సీ రోడ్‌లో ఉన్న 'సౌర్ బెర్రీ పబ్' పై కూడా కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా పబ్ సిబ్బందితో సహా ఎనిమిది మంది వాంగ్మూలాలను పోలీసులు రికార్డు చేశారు.






# శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర మల్టీస్టారర్ చిత్రం '45'

కన్నడ అగ్ర నటులు శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న మల్టీస్టారర్ చిత్రం '45'. ఈ సినిమా డిసెంబరు 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, ఉపేంద్రతో పాటు రాజ్ బి. శెట్టి కూడా ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. సినిమా విభిన్నమైన కథాంశంతో, ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ కు అధిక ప్రాధాన్యం ఇస్తూ రూపొందినట్టు స్పష్టమవుతోంది. ఉపేంద్ర తన గత చిత్రాల మాదిరిగానే ఇందులోనూ ఒక డిఫరెంట్, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ చిత్రం డిసెంబరు 25న క్రిస్మస్ కానుకగా విడుదల కానుండగా తెలుగు ప్రేక్షకుల కోసం ఈ చిత్రాన్ని వారం ఆలస్యంగా, జనవరి 1న కొత్త సంవత్సరం కానుకగా విడుదల చేయనున్నారు.

# రౌడీ జనార్ధన్‌గా వస్తోన్న విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవికిరణ్ కోల దర్శకత్వంలో 'రౌడీ జనార్దన్' పేరుతో ఓ చిత్రం రూపొందుతోంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. కీర్తి సురేశ్ కథానాయిక. ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న సంగతి తెలిసిందే. ఈనెల 18న దిల్‌రాజు పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించి విజయ్ డబ్బింగ్ పూర్తి చేసినట్లు తెలిసింది. ఇది కోనసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. దీంట్లో ఓ అందమైన ప్రేమకథ మిళితమై ఉంటుంది. విజయ్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో అలరించనున్నారు.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463